జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 7 | మార్చి | 2026 • పేజీలు : 6



## కల్లూరు గూడెం లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసిన మట్టా



**వేంసూరు మార్చి 6 ప్రజాజ్యోతి:** మండలంలో కల్లూరుగూడెం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు..

- మంత్రులు వాకిటి శ్రీహరి,పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మార్చి చివరి నాటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలి
- సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి
- పిల్లలకు మధ్యాహ్న భోజనంలో చికెన్ స్థానంలో చేపలు అందిస్తాం
- 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మంత్రులు




# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు,ప్రజా ప్రతి నిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలని మంత్రులు వాకిటి శ్రీహరి,పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారే ఆది నారాయణ, మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.99 రోజుల కార్యాక్రమంలో చేపట్టే కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి, పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలన్నారు. ఆర్థిక స్థితిగతులు సహకరించక పోయినా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల గడపకు చేరేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. రైతులు పండించే పంటకు బోనస్ అందించి వారిలో విశ్వాసం కల్పించడమే కాకుండా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని అన్నారు.గతంలో మధ్యవర్తులు లబ్దిదారుల పేరిట మీద ఇండ్లు మంజూరు చేయించుకొని డబ్బులు వసూలు చేసుకున్నారని, నేడు అటువంటి లబ్దిదారులకు ఇండ్లు లభించకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లలో పేదల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని అన్నారు. క్రీడలలో భవిష్యత్తు ఉంటుందనే

మిగతా 3 లో...

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురుకు తీవ్ర గాయాలు

- కారు ను ఢీకొట్టి.....రెండు బైక్లు ఢీకొనటంతో ఘటన ఇంటర్ పరీక్షలు వ్రాసి వస్తుండుగా... ప్రమాదం.
- ప్రభుత్వ హస్పిటల్ ఆర్తనాదాలు...రోధనలు



2 లో...

## అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

- ఆడియో సూచనలతో పాఠాలు మరింత సులభంగా అర్థమయ్యేందుకు బ్రెయిల్ లిటరసీ డివైస్ ఏర్పాటు
- ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసున్నందుకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినితో భావోద్వేగాలకు లోనైనా కలెక్టర్
- విద్య, భద్రత, నైపుణ్యాభివృద్ధి కోసం ఆధునిక వసతులతో ప్రత్యేక స్కూల్ నిర్మాణం
- ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల ప్రత్యేక పాఠశాల నిర్మాణ పురోగతి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

2 లో...



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల



**మధిర ప్రజా జ్యోతి** మధిర అసెంబ్లీ నియోజకవర్గం, ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ యరమల రేణుక–కృష్ణారెడ్డి దంపతుల కుమారుడు సాంబశివరెడ్డి వివాహం మధిర వాస్తవ్యులు శీలం కాశీ విశ్వేశ్వరరెడ్డి–పద్మ దంపతుల కుమార్తె శ్రావణితో మధిర వైరా రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్, మధిర అసెంబ్లీ ఇంచార్జి లింగాల కమల్ రాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. బంధుమిత్రులు, బీఆ ర్ఎ స్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులతో నేను సైతం.. కట్ల సంతోష్



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి :** వైరా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో పురపాలక వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి చీపురు పట్టి రోడ్లు ఊడిశారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన కార్మికులతో కలిసి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెల్లచొక్కాలు ధరించి తిరిగే నాయకులకు భిన్నంగా, ఆయన నూతన వరబడిని వైరా మున్సిపాలిటీలో తీసుకొస్తున్నారు. యువకుడిగా చిన్నవయసులో వచ్చిన పదవికి వన్నెతెచ్చే విధంగా తన మార్కును చూపిస్తూ, ఆదర్శంగా నిలుస్తున్నారు. వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ప్రజా సమస్యలపై వేగంగా స్పందించడాన్ని, ప్రజలు అరిషిస్తున్నారు.

## సమీక్ష సమావేశానికి వైరా ఎమ్మెల్యే రాక..



**ఖమ్మం వైరా: మార్చి 6 ప్రజా జ్యోతి** వైరా మండల పరిధిలోని విప్పలమడక గ్రామంలో శనివారం జరిగే సమీక్ష సమావేశానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశానికి ఆయన హాజరుకానున్నారు. ఈ సమావేశంలో మండల అధికారులతో పాటు అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాల మీద సమీక్ష నిర్వహించనున్నట్టు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి, 2 గంటల వరకు సాగే ఈ సమీక్షలో అందరు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# అత్యంత ప్రాధాన్యతతో అంధుల పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అంధుల విద్యాభివృద్ధి కోసం అత్యున్నత ప్రమాణాలతో ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం జెడ్పీ సెంటర్ లోని నిజాంపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంధుల పాఠశాల నిర్మాణ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనుల ప్రతి భాగాన్ని పరిశీలించి భవన నిర్మాణ నాణ్యత, ప్రహారీ గోడ గేట్,ప్రవేశ మార్గాలు, అంతర్గత గదుల రూపకల్పన, గ్రీనరీ, మొక్కలు, టైల్స్, ప్రత్యేకంగా టాయిలెట్స్, తరగతి గదులు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లు, మ్యూజికల్ రూం తదితర సదుపాయాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అంధులు పాఠశాలలో ప్రవేశించిన క్షణం నుంచి బయటికి వెళ్లే వరకు పూర్తిస్థాయి భద్రత, సౌలభ్యం లభించేలా నిర్మాణంలో ప్రతిదీ ఖచ్చితంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అంధ పిల్లల చదువుల కోసం వారి తల్లిదండ్రులు ప్రజావాణిలో అర్జీలు ఇచ్చినప్పుడు ఒక ఆలోచనతో అంధుల భవిష్యత్తకు కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు కార్యచరణ చేపట్టి నేడు పూర్తి దశలలో ఉన్న పనుల పట్ల కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంతృప్తి వ్యక్తం చేశారు.అంధుల బ్రెయిలీ లీపి కోసం ప్రత్యేకమైక డిజిటల్ అడియో డివైజర్ ద్వారా అంధ విద్యార్థి ఉపయోగించే విధానం పరిశీలించారు. అంధ విద్యార్ధిని జి. భవాణి ఇలాంటి అధునాతన సౌకర్యాలు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసినందుకు కలెక్టర్ భావోద్వేగాలకు లోనయ్యారు.జిల్లాలో అంధ విద్యార్థులు ఈ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

అంధుల విద్యా అవకాశాల దృష్ట్యా ప్రత్యేక పాఠశాల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేసి అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.ఆడియో సూచనలు తో పాఠాలు మరింత సులభంగా అర్థమయేందుకు బ్రెయిలీ లీపి చదవటం, టైప్ చేయటం, రాయటం నేర్పడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన బ్రెయిలీ లిటరసీ డివైస్ లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. దృష్టి,కంఠ పరిమితి ఉన్న విద్యార్థులు తామే బ్రెయిలీ నేర్చుకోవచ్చని, పాఠ్యాంశాలు,ఆట అంతర్లీన పాఠాలు ద్వారా ఆటలు, పరీక్షలు, వ్యాయామాలు ఆడియో ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు.అంధ విద్యార్థులు స్వతంత్రంగా కదలాడేందుకు వీలుగా పాఠశాలను పూర్తిగా బారియర్ ఫ్రీ విధానంలో నిర్మించామని అన్నారు.

పాఠశాలలో ఏర్పాటు చేయనున్న సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ అంధ విద్యార్థులలో స్పర్శ, శబ్దం, వాసన, దిశ అవగాహన, సమతౌల్యం వంటి సామర్థ్యాలను పెంచుతాయని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక విద్యా మోడళ్లను ఆధారంగా తీసుకుని ఈ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంధ విద్యార్థులకు పాఠశాలలో బ్రెయిల్ లిపి పుస్తకాలు, ఆడియో బుక్స్, లెర్నింగ్ డివైజ్‌లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని అన్నారు. నేటితరానికి అనుగుణంగా అంధుల్లో ముఖ్యమైన కంప్యూటర్ స్కిల్స్ కోసం ల్యాబ్‌ను స్మార్ట్ టెక్నాలజీతో ఏర్పాటు చేయాలని తెలిపారు.విద్యార్థులు సాఫ్ట్‌వేర్ స్క్రీన్ రీడర్లు, డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్ ద్వారా పాఠాలు నేర్చుకు

నేలా వాతావరణం ఉండాలన్నారు.విద్యుత్ సరఫరా విషయంలో ప్రమాదావకాశం లేకుండా చైల్ట్–సేఫ్ స్విచ్‌లు, హై క్వాలిటీ వైరింగ్,అనుకూలమైన లైటింగ్ సిస్టమ్ ఉన్నాయని తెలిపారు.అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన డెస్కులు, కుర్చీలు, నేర్చుకునే పరికరాలు, సమకూర్చమని, అంధుల పాఠశాల పూర్తయిన తర్వాత ఖమ్మం జిల్లాలోని అంధ విద్యార్థులకు ఇది ఒక ఆధునిక విద్యా కేంద్రంగా నిలుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు .కలెక్టర్ వెంట జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఈఈ మహేష్ బాబు, సీఎంవో ప్రణీవ్ కుమార్, ఏఈ చిరంజీవి,సంబంధిత విభాగాల అధికారులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురు కు తీవ్ర గాయాలు







**నేలకొండపల్లి, మార్చి 6 ప్రజా జ్యోతి:** ఇంటర్ పరీక్షలు వ్రాసి బైక్ లపై వస్తున్న విద్యార్థులు...కారు ను డీకొట్టి...రెండు బైక్ లు డీకొన్న ఘటన లో ఆరుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అనంతనగర్–నేలకొండపల్లి గ్రామాల మధ్య మూలమలుపు వద్ద శుక్రవారం ప్రమాదం జరిగింది. కోరట్లగూడెం కు చెందిన బచ్చలకూరి అభిరామ్, అమ్మగూడెం గ్రామానికి చెందిన వాసంశెట్టి ఉదయ్. . ఆరెగూడెం గ్రామానికి చెందిన బోయిన ఉదయ్ లు నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఇంటర్ సెకండ్ హియర్ పరీక్షను వ్రాసి బైక్ పై ఇంటికి బయలుదేరారు. అదే విధంగా సదాశివాపురం గ్రామానికి చెందిన యండ్రాతి విశాల్, జె.జశ్వంత్, కొంగర గ్రామానికి చెందిన పొట్టా ఆకాష్ లు అనంతనగర్ గురుకుల పాఠశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో పరీక్ష వ్రాసి బైక్ పై నేలకొండపల్లి కి బయలుదేరారు. రెండు బైక్ లు మూలుమలపు వద్ద కు రాగానే... నేలకొండపల్లి నుంచి కారు కూసుమంచి వైపు వెళ్తుంది. కారు ను డీకొట్టి తప్పించే క్రమంలో రెండు బైక్ లు డీకొన్నాయి. దీంతో బైక్ లపై ఉన్న విద్యార్థులు ఎగిరిపడ్డారు. తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహానం ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో బచ్చలకూరి అభిరామ్ పరిస్థితి విషమంగా ఉంది. మిగతా ఐదుగురు కూడ కాళ్లు, చేతులకు, తలకు తీవ్ర గాయాలైయ్యాయి. ప్రమాద సమయంలో విద్యార్థులు సృహాకోల్పోవటంతో స్థానికులు పాకనాటి కన్నారెడ్డి, బచ్చలకూరి నాగరాజు తదితరులు సీపీఆర్ చేయటం, రక్తం కారకుండా గుడ్డలు చించి కట్టులు కట్టుటం. 108 వాహానం లోకి ఎక్కించి లాంటి అత్యవసర పనులు దగ్గర ఉండి సేవలు అందించారు. మానవత్వం ను చాటారు. క్షతగాత్రులను తహాశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య. ఆయా పంచాయతీ సర్పంచ్లు పరామర్శించారు. పలు గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలు, బంధువులు, స్నేహితులు. కాలేజీ సహచర ". విద్యార్థులు. స్థానికులు హస్పిటల్ కు రావటంతో హస్పిటల్ కిక్కిరిసింది. ఆర్తనాధాలు, రోధనలతో మారుమోగింది..

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

భావన యువతకు వచ్చేలా అవసరమైన ఇన్‌ఫ్రా అభివృద్ధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గచ్చిబౌలిలో హాకీ క్రీడలు ప్రపంచ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు.క్రీడలలో గాయపడిన క్రీడాకారులకు మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి వారం అందించే చికెన్ స్థానంలో చేపలు పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.కోతులు, కుక్కల సమస్య పరిష్కారం కోసం వాటి సంతానోత్పత్తి నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు ఆధారంగానే ప్రజలలో ప్రభుత్వం పట్ల స్పందన ఉంటుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ సంవత్సరం మొత్తం కొనసాగించాలని ఆయన తెలిపారు. అధికారులు,ప్రజాప్రతినిధులు కలిసి సంయుక్తంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామం, పట్టణానికి చేరువ చేసేందుకు అనుసరించాల్సిన విధానంపై చర్చించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 సెక్టార్లకు సంబంధించి రూపొందించిన ప్రణాళిక క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కు తహసిల్దార్ క్యాడర్ కు తగ్గకుండా ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలని, ప్రతి వారానికి ఒకసారి వెళ్లి అక్కడ భోజనం నాణ్యత పరిశీలించాలని, అక్కడ ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.గ్రౌండింగ్ కాని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఆసక్తి లేని పక్షంలో అదే గ్రామంలో మరో లబ్ధిదారునికి కేటాయించాలని మంత్రి తెలిపారు.

మార్చి చివరి వరకు మొదటి విడత మంజూరు చేసిన ప్రతి ఇల్లు గ్రౌండ్ కావాలని అన్నారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా హెల్త్ సెక్టార్ పని తీరు మెరుగ్గా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు అవసరమైన స్టాఫ్ అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఆధారంగా ఈ కార్యక్రమం అమలుకు నిధులు కేటాయిస్తుందని అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా డ్రైయిన్ వల్ల ఇబ్బందులు ఎక్కడ ఉంటున్నాయో పరిశీలించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మార్చి 12న ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని అన్నారు.రెవెన్యూ,అటవీ శాఖల మధ్య ఉన్న భూ సమస్యలు జాయింట్ సర్వే ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ఎకో పార్కుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగంలో చాలా అంశాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పంట మార్పిడి,ఎరువుల, రసాయనాల వినియోగం తగ్గించడం,ఆధునిక సాగు పద్ధతులు వంటి అంశాలను ప్రచారం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ,ముఖ్యమంత్రి సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏప్రిల్ 2న గ్రామ స్థాయి, ఏప్రిల్ 16 న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయిలో, మే 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 10 ప్రత్యేక అంశాలతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు.

మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్, ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 11 వరకు వైద్య శాఖ, ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు ఎరైవ్ ఎలైవ్ పేరిట రోడ్ సేఫ్టీ కార్యక్రమం, ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, హౌసింగ్, ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు చైల్డ్ సేఫ్టీ, డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, మే 4 నుంచి మే 10 వరకు వ్యవసాయ శాఖ, మే 11 నుంచి 16 వరకు విద్యాశాఖ, మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడా శాఖ, మే 25 నుంచి 30 వరకు మహిళ సంక్షేమం, జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్ వరకు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. నేటి నుండి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి స్కూల్స్, బస్టాండ్, ప్రభుత్వ పాఠశాలల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామం, పట్టణాల్లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేసుకోవాలని, హోటల్స్, ఫంక్షన్ హాల్స్ వద్ద అధికంగా చెత్త ఏర్పడుతుందని, అక్కడ వాటిని డిస్పోజ్ చేసేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 14న వీధి కుక్కల బెడద తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. నూతనంగా ఎన్నికకాబడిన సర్పంచ్, కౌన్సిలర్ లకు మార్చి 12న అవగాహన నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.వైద్య శాఖ పరిధిలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల పై వీధి వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో న్యూట్రిషన్ పై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఏప్రిల్ 7న వరల్డ్ హెల్త్ డే రోజు వైద్య శాఖలో బాగా పనిచేసే వైద్యులు, సిబ్బందికి అవార్డుల ప్రదానం ఉంటుందన్నారు.ఎయిడ్స్ హెచ్.ఐ.వి. నివారణ చర్యలు,మాతృ శిశు సంరక్షణ,హోమియోపతి, ఆయుష్, నకిలీ మందుల నివారణ దిశగా కార్యాచరణ ఉంటుందని అన్నారు.ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం ద్వారా పోలీస్, రవాణా శాఖ అధికారుల ద్వారా రోడ్ సేఫ్టీ పై వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు.గత 3 సంవత్సరాల డేటా పరిశీలించి జిల్లాలో 50 శాతంకు పైగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు అక్కడ చేపట్టామని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు 99 రోజుల కార్యాచరణలో భాగంగా పూర్తి చేసీ గృహప్రవేశం చేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు.చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు ఉంటుందని, ఇందులో అనాథ పిల్లలకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ, సైబర్ నేరాలు,గ్యాంబ్లింగ్, లోన్ యాప్ వేధింపులపై దృష్టి సారిస్తామని, బాల కార్మికుల నిర్మూలన, పిల్లలకు అవసరమైన వైద్య చికిత్స, పిల్లల దత్తత సక్రమంగా జరిగేలా అవగాహన ఉంటుందని అన్నారు.వ్యవసాయ శాఖ పరిధిలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రచారం చేయడం, యూరియా యాప్ బుకింగ్ పై అవగాహన కల్పన ఉంటుందన్నారు.

విద్యా శాఖ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు శుభ్రంగా ఉండేందుకు పాత సామాగ్రి, పాత కంప్యూటర్ ల తొలగింపు కార్యాచరణ చేపట్టామని అన్నారు.పర్యావరణ ప్రాధాన్యత సందర్భంగా పార్కుల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పచ్చదనం పెంపు చర్యలు, ప్లాస్టిక్ నియంత్రణకు మెగా డ్రైవ్ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక అధికారులను ప్రతి మండలానికి నియమించినట్లు తెలిపారు.30 రోజుల కంటే ఎక్కువ పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు.వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారం,రైతు నేస్తం ద్వారా శాస్త్రవేత్తలతో నేరుగా రైతులు సంప్రదించి ఆధునిక సాగు పద్ధతులు నేర్చుకోవడం, యూరియా బుకింగ్ యాప్ లో సమస్యల తొలగింపు వంటి అంశాల లపై దృష్టి సారించామని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ పాలక వర్గాలను భాగస్వామ్యం చేస్తూ 99 రోజుల కార్యాచరణ అమలు చేయాలన్నారు. గ్రామాలలో ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఫుడ్ సేఫ్టీ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని,ఆధునిక సాగు పద్ధతులు, క్లస్టర్ వారిగా వివిధ పంటల సాగు, పంట మార్పిడి వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నీటి సరఫరాతో కూడిన టాయిలెట్స్ నిర్మించాల న్నారు. కొత్త గూడెం ఎమ్మెల్యే సాంబ శివరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఇంటి క్రింద 20 వేలు మంజూరు చేసిన లబ్దిదారులకు నేడు ఇందిరమ్మ ఇండ్లు తిరస్కరిస్తున్నారని తెలిపారు. అర్హులకు రద్దు చేసిన ఇండ్లు కేటాయించాలని, జిల్లాలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే సమయంలో అర్హులు అధికంగా ఉన్న పక్షంలో లాటరీ పద్ధతి అనుసరించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థి దశ నుంచి క్రీడలు భాగస్వామ్యం చేయాలని, పాఠశాల కరికులంలో క్రీడలు ఒక పార్ట్ గా మారాలని ఆయన సూచించారు.జిల్లాలో నిర్మించే

డ్రైయిన్స్ అలైన్మెంట్ సరిగ్గా లేకపోవడం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయని, దీనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ మాట్లాడుతూ★ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, భద్రాచలం ఐటిడిఎ పీవో బి.రాహుల్,భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు,మునిసిపల్ చైర్ పర్సన్లు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురాన్ని క్లీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం... పోకబత్తిని అనిత



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీనీ పరిశుభ్రత మున్సిపాలిటీగా తయారు చేసే విధంగా ప్రజాపాలన ప్రగతి–ప్రణాళిక సిద్ధం చేశామని ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయా వార్డులకు చెందిన కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బందితో పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీతో కలిసి మునిసిపల్ సిబ్బంది కౌన్సిలర్లతో పారిశుద్ధ్య ప్రణాళికకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నేటి నుండి మున్సిపాలిటీలో ప్రారంభం అయ్యిందన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుం దని, ప్రతి పది రోజులకు ఒక శాఖ తరపున ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టా ల్సి ఉంటుందన్నారు. 99 రోజుల ప్రణాళికకు సంపూర్ణ సహకారం అందించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు శ్రీధర్ రెడ్డి, మణి, ఉమా, కిరణ్, శ్రీనివాస్, మధు ,పాల్గొన్నారు.




## మహిళా చైతన్య సదస్సుకు మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాథం ను ఆహ్వానించిన యుటిఎఫ్ నాయకులు



**మధిర ప్రజా జ్యోతి** ఈనెల 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మధిర ప్రాంతీయ కార్యాలయం కేంద్రంగా శనివారం సాయంత్రం జరగనున్న మహిళా చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు కావలసినదిగా మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మధిర డివిజన్ మహిళ నాయకులు కాజా సునీత, జిబిఎంఎస్ రాణి, షేక్ హసీనా బేగం ఆహ్వానం పలికారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సామినేని సుజాత రామనాథం దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, మధిర మండల అధ్యక్షులు బండారు నాగరాజు, ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి చెన్నయ్య, మండల కార్యదర్శులు వూట్ల కొండలరావు, నిమ్మగడ్డ గోపీచంద్ ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యావంతులైన వారు రాజకీయాల్లో కీలకపాత్ర పోషించటం వల్ల ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మధిర ప్రాంతీయ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మహిళా చైతన్య సదస్సుకు మహిళా ఉపాధ్యాయినీలు భారీగా హాజరు కావాలని ఆహ్వానం పలికారు.

# మున్సిపల్ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ పరామర్శ







**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు మాతృమూర్తి యన్నంశెట్టి రాములమ్మ గురువారం సాయంత్రం కన్నుమూశారు శుక్రవారం మధిర పట్టణంలోని వారి నివాసం నుంచి స్మశానవాటిక వరకు జరిగిన అంతిమయాత్రలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు తో పాటు కలసి ఆయన పాల్గొన్నారు అనంతరం అక్కడ ఆమె పార్థివదేహానికి మాజీ ఎంపీ నామ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యన్నంశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి మాతృమూర్తి మృతి పట్ల నామ తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు.

# పెద్ద కోరుకొండి పాఠశాల లో మండల స్థాయి వేమన శతక పద్యాల పోటీ కార్యక్రమం




**కల్లూరు మార్చి 06: ప్రజా జ్యోతి** మండల పరిధిలోని పెద్దకోరుకొండి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు మండల స్థాయి వేమన శతక పద్యాల పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్టపింజర రాము అధ్యక్షతన జరిగాయి. ఈ పోటీలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై. రమణయ్య ప్రారంభించారు. సమాజంలోని దురాచారాలను, మూఢనమ్మకాలను, కుల వివక్షను రూపు మాపటానికి పామరులకు సైతం అర్థమయ్యేలా తన పద్యాల ద్వారా వివరించి 17వ శతాబ్దం లోని సామాజిక స్పృహను చాటిన గొప్ప మహనీయుడు వేమన అని అన్నారు. బాల్యం నుండే విద్యార్థులకు వేమన పద్యాలు వంటి నీతి పద్యాలు నేర్పించి రేపటి ఆదర్శ భారత పౌరులుగా తీర్చిదిద్దాలనే ఆశయంతో పెద్ద కోరుకొండి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొట్టపింజర రాము అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. మధిర మండలంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మాటూరు ఎస్ ఏ (తెలుగు )ఎల్. రవికుమార్ ప్రముఖ రంగస్థలం నటులు కోటిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ఎం.వెంకటరమణ, జి. సుందర్, బి. మురళీకృష్ణ,జి. సక్రాం, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహేష్, డి.ఆర్. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యాయులు బాలాజీ నాయక్, సుధాకర్, కె. వెంకటేశ్వరరావు రవికుమార్, వసంత, అబ్దుల్ ఖాదర్, జానకి, ఇ. భరత్, ఝాన్సీ, రాంబాబు, య్. నాగరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలు పరిష్కరించండి

- టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం
- జర్నలిస్టులకు జరుగుతున్న నష్టాన్ని వివరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ్ నారాయణ
- సమాచార శాఖ కమిషనర్ తో చర్చించి పరిష్కరిస్తానని హామీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** జర్నలిస్టుల అక్రిడేషన్ మంజూరు విషయంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, అక్రిడేషన్ల జీవో లో ఉన్న ఇబ్బందులు సవరించాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి యూనియన్ నేతలు వినతి పత్రం అందజేసి సమస్యలు వివరించారు. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే .రామ నారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్,జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి పి.మహేందర్, జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు తదితరులు మంత్రిని కలిసి సమస్యలను దృష్టికి తెచ్చారు.ప్రధానమైన 8 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.సమాచార శాఖ కమిషనర్ తో చర్చించి జర్నలిస్టులకు ఇబ్బందులు లేకుండా అక్రిడేషన్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి,జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్,జిల్లా నాయకులు ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం పాల్గొన్నారు.

# మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు సమన్వయంతో చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- రఘునాథపాలెం రైతు వేదిక నందు మండల ప్రజాప్రతినిధులు, అధికారులకు 99 రోజుల కార్యక్రమం పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు మార్చి 6నుంచి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.శుక్రవారం రఘునాథపాలెం రైతువేదిక నందు మండల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల మండల అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యక్రమ అమలుపై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అవగాహన కల్పించారు.అంతకుముందు రఘునాథపాలెం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు, పరిసరాలలో చెత్త, పిచ్చిమొక్కల తొలగింపు పనులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు, ఫైల్స్ క్లియరింగ్, ఆన్ లైన్ దరఖాస్తులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం బస్తీ దవాఖానను సందర్శించి ఓపీ,మందుల నిల్వలు, గర్భిణి మహిళలకు అందించే సేవల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్ లు,వార్డుమెంబర్ లు ప్రతి రోజు ఉదయం ఆరు గంటలకు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సంబంధించి చేయాల్సిన పనులు పరిష్కరించాలని అన్నారు.గ్రామపరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం ఫిర్యాదుదారులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రజల గడపకు చేరేలా అధికారులు,ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. పేదలకు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు.గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, గ్రామ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన లో అందరిని భాగస్వాములను చేయండి.



**నేలకొండపల్లి, మార్చి 6 ప్రజా జ్యోతి:** ప్రజా పాలన...ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యులను చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను విజయవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా ఇచ్చిన లక్ష్యాలను నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల అమలు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. షెడ్యూల్ ప్రకారం అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతం చేసి. ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతి రావు, పంచాయతీ సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఐకమత్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- ముస్లింలకు పండ్లు పంపిణీ చేసిన ఐఎన్టియుసి కోటేశ్వరరావు



**సత్తుపల్లి మార్చి06(ప్రజా జ్యోతి )** పట్టణంలోని సింగరేణి పి.వి.ఎన్ కాలనీలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని క్యాంటీన్ కమిటీ మెంబర్ రామచందర్ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు,పళ్ళు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు ఉపవాసం ఉంటున్నారు కాబట్టి, అల్లా దయవల్ల ముస్లింలందరూ సంతోషాలతో,సుఖంగా వర్ధిల్లాలని, హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా కలిసి ఉంటున్నామని, అవసరమైనప్పుడు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించుకుంటున్నామని, ఆ భగవంతుడు వారిని చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, కాలనీవాసులు ఉన్నారు.

## గేటు కారేపల్లి లో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమం ప్రారంభం.



**కారేపల్లి, మార్చి 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమాన్ని శుక్రవారం గేటు కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, కార్యదర్శి కె. అనూష ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధుల వెంట ఉన్న చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు. ఇంటింటికీ తిరుగుతూ ఇంటి పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలి తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లో వెయ్యాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకమండలి మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు
- భైరవునిపల్లిలో చిత్రపటానికి ఘన నివాళి



**నేలకొండపల్లి, మార్చి 6 ప్రజా జ్యోతి:** భైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఆయన సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావుతో కలిసి సీతారాములు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సీతమ్మ ప్రజాసేవలో ముందుండేవారని ఆయన పేర్కొన్నారు. అలాగే ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ బలోపేతానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు . ఆమె సేవలను గుర్తుచేసుకుంటూ పార్టీ తరపున కుటుంబానికిఅండగాఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం సీతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఉప సర్పంచ్ ఆలేటి ఉమా మహేష్, భద్రాజీ వేంకటేశ్వరరావు, బాలేబోయిన వెంకన్న పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ పై ప్రతిజ్ఞ చేసిన చైర్మన్, పాలకవర్గం





**కల్లూరు, మార్చి 6: ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నేపథ్యంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ మరియు పాలకవర్గం పురపాలక కమిషనర్ ఆధ్వర్యంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం కూడలిలో స్థానిక ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమక్షంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రతిజ్ఞ చేశారు. 99 రోజుల ప్రణాళిక ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, శుభ్రత కార్యక్రమాలు, రహదారులు, మురుగు నీటి వ్యవస్థలు, ఉద్యానవనాలు, నీటి సరఫరా వంటి కీలక అంశాలపై దృష్టి కేంద్రీకరించామని చైర్మన్ మోహన్ నాయక్ తెలిపారు. ప్రజల పాలన అంటే ప్రతి ఒక్కరి ఇంటి ముందు మార్పు తీసుకురావడం. ఈ 99 రోజుల్లో మా ప్రణాళికను 100% పూర్తి చేసి, కల్లూరు మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం ప్రతిజ్ఞ చేసిన చైర్మన్, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్ల తో కలిసి ప్రత్యేకంగా ప్రతిజ్ఞ పట్టం తో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం. రామ దుర్గారెడ్డి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్లు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## జర్నలిస్టుల సమస్యలపై టి యు డబ్ల్యు జే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి కి వినతి

- అధికారులతో చర్చించి సత్వరమే పరిష్కారానికి హామీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టియుడబ్ల్యుజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో ప్రగతి ప్రణాళిక పై జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్రం రెవిన్యూ శాఖ మంత్రిని కలిసిన టిజె యఫ్ నాయకులు , వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని ,జర్నలిస్టులకు అక్రిడేషన్ కుదింపు చేసే జీవో నెంబర్ 252 సరిచేసి అర్హులైన వారందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని కోరారు. గత ఎన్నో రోజులుగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. అనంతరం మంత్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఉన్నతాధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి ఓ స్పష్టమైన నిర్ణయాన్ని తెలుపుతామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యూనియన్ నేతలకు హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో టియుడబ్ల్యుజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి,ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి వెన్నబోయిన సాంబశివరావు, టెంజ్ జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శులు బిగ్ టివి భాస్కర్,ఆర్ టి వి ఉదయ్, సిక్స్ టివి హరీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, జిల్లా నాయకులు తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు ను ప్రారంభించిన జాకీరుల్లా



**నేలకొండపల్లి, మార్చి 6 ప్రజా జ్యోతి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు ను శుక్రవారం ఖమ్మం ఎస్ఆర్అండ్బిజీఎన్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాకీరుల్లా ప్రారంభించారు. తొలుత సదస్సు కు సంబంధించిన సావనీర్ ను విడుదల చేశారు. బౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎకోస్ ఆఫ్ ది పాస్ట్ బీమ్స్ ఆఫ్ లైట్..ఎక్స్ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ ఆర్కిటెక్చర్ అనే అంశం పై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సు లో మొదటి రోజు వివిధ అంశాల పై అవగాహన కల్పించారు. తెలంగాణ లో ఉన్న దేవాలయాలు, చారిత్రక కట్టడాలలో సైన్స్ యొక్క ప్రాధాన్యత ను వివరించారు. ఇలాంటి `సదస్సు వలన విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి పరిశోధనల పట్ల అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ పరంజ్యోతి, ప్రొఫెసర్స్ తోట కూర రమేష్, బానోత్రెడ్డి, సూర్యానారాయణ, మోహంతీ సదస్సు కన్వీనర్ డాక్టర్.నర్సింగ్ శ్రీనివాసరావు, కో-ఆర్డినేటర్ డాక్టర్.రమేష్, వెంకటేశ్వరరెడ్డి ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్

- తోటకూరి పిచ్చయ్యను పరామర్శ.
- నూతన వరుడి ఆశీర్వాదం.



**కారేపల్లి, మార్చి 6,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో శుక్రవారం వైరా నియోజకవర్గ మాజి ఎమ్మెల్యే రాములు నాయక్ విస్తృతంగా పర్యటించారు. తొలుత విశ్వనాథపల్లిలో వివాహ వేడుకలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. అనంతరం గెట్ కారేపల్లి లో ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న మాజి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకురి పిచ్చయ్యని ఇంటి వద్ద పరామర్శించి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, నాయకులు వీరన్న నాయక్, వాంకుడొత్ నరేష్ నాయక్, భూక్య రాంకిషోర్ నాయక్, బాణోత్ కోటి, గుగులోత్ హారు పాల్గొన్నారు..

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై కల్లూరు ఎంపీడీవో చంద్రశేఖర్ సమీక్ష సమావేశం






**కల్లూరు మార్చి 06: ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై శుక్రవారం కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నేపథ్యంలో భాగంగా ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనులు ప్రజోపయోగ కార్యక్రమాల ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమం మార్చి 6 తేదీ నుంచి జూన్ 12 తేదీ వరకు 99 రోజులలో పాటు అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను గడప గడపకు ప్రజలకు మరింత చేరువ చేయాలని సర్పంచులు కార్యదర్శులకు అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు, ఐసిడిఎస్ సి డి పి ఓ నిర్మల జ్యోతి, సూపర్వైజర్స్, విద్యుత్ శాఖ సిబ్బంది, పంచాయతీ రాజ్ అధికారులు, ఫారెస్ట్ రేంజర్ అధికారి జి. ఉమా సిబ్బంది సర్పంచులు పోట్రు శ్రీనివాసరావు, వేము కృష్ణ, జినుగు శ్రీనివాసరావు, చిన్నకృష్ణయ్య, భూక్య శ్రీనివాసరావు, కోలేటి శ్రీనివాసరావు, కీసర నిర్మల మోహన రెడ్డి, కుక్క సుధారాణి, దేవవరపు నాగమణి, వడ్లమూడి బేబీ లక్ష్మీ స్వరాజ్యం, శీలం కోటేశ్వరమ్మ, మోదుగు నాగ జ్యోతి, ఖమ్మం పార్టీ లక్ష్మి , మాలోతు అనురాధ, కంచ పోగు సుజాత, వడ్లమూడి బేబీ లక్ష్మీ స్వరాజ్యం, భూక్య ఉమా, ఆయా గ్రామాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి.

- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.





**కారేపల్లి, మార్చి 6,ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక అమలులో పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని అప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల రైతు వేదిక నందు శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సర్పంచులు ఉప సర్పంచ్లు కార్యదర్శులతో అవగాహన సదస్సు ఎంపీడీవో పి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదలే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. ఏప్రిల్ నెలలో మరి కొంతమంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఈ నెల 6 నుంచి జూ న్ 12 వరకు ఏ రోజు ఏ పని పూర్తి చేయాలో స్పష్టమైన గడువు విధిస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థంగా అందించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ లలో పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల్లో పెండిం గ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భవన నిర్మాణాలు, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువ త, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితరలు అంశాలు పూర్తి చేయా ల న్నారు. జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ కు సంబంధించి జిల్లాలో గ్రామపంచాయతీలకు 54 కోట్ల రూపాయలు రెండు విడతలగా జమ అయ్యాయి అన్నారు. మిగతా ఆరు విడతలు రాబోయే నెలల్లో జమవుతాయన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, తడి–పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో రోజువారి నిర్వహించే కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా అధికారులు పరిశీలనకు వస్తారని సూచించారు. శుక్రవారం సర్పంచులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎ.రమేష్,ఎంపీ ఓ, ఎమ్. రవీంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈ నాగేందర్ బాబు, జి.స్వప్న, పి ఆర్ ఏ ఈ రాజేష్,మండల వైద్యాధికారి సురేష్, ఎంఈఓ జయరాజు, అగ్రికల్చరల్ అధికారి బట్టు అశోక్,సొసైటీ మాజీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్ రావు, దిశా కమిటీ సభ్యులు పోలంపల్లి సర్పంచ్ హేమలత బాలాజీ, సింగరేణి సర్పంచ్ వీర ప్రతాప్ టోనీ, అ ప్పాయి గూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల హక్కుల కోసం పోరాడుదాం.

- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.




**కారేపల్లి, మార్చి 6, ప్రజా జ్యోతి:** దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రధాని మోడీ పాలనలో దేశ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు కచించుకుపోతుంది, రూపాయి విలువ రోజురోజుకు దిగజారిపోయి సంక్షోభం వైపు పరుగులు తీస్తుంది, ఆదాని అంబానీ లాంటి కుబేరులు మరింత పెరిగిపోతూ సంపన్నులుగా మారిపోతున్నారని. పేదలు మాత్రం కటిక దరిద్రంలోకి నెట్టబడుతున్నారని అర్ధాకలితో అలమటిస్తూ అన్నమో రామచంద్ర అంటూ దేహరించాల్సిన పరిస్థితి ఈ దేశ ప్రధాని వ్యవసాయ కూలీలు రైతాంగ కార్మిక వర్గం లాంటి అన్ని వర్గాలపై తన దాడిని ఎక్కిపెట్టిందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. శుక్రవారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం డివిజన్ ప్రథమ మహాసభ సింగరేణి మండలం టేకుల గూడెం గ్రామంలో అమరుడు లక్ష్మీనరసు నగర్ లో కూరాకుల నరసయ్య అధ్యక్షతన జరిగింది. మా సభకు ముందుగా డివిజన్ అధ్యక్షులు కూరాకుల నరసయ్య జండా ఆవిష్కరించారు. ఈ మహాసభకు ప్రారంభ ఉపన్యాసకులుగా గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అనేక చట్టాలను మార్చి కొత్తవి చేసి ప్రజలను పీడిస్తుందని. యాట రెండు కోట్ల ఉద్యోగాల మాట అటకెక్కిందని. నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఖాతాలో వేస్తామని ప్రజలను దగా చేసిన ప్రధానిగా మోడీ నిలిచారని. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని. భారతదేశం వెలుగు పోతుందని తెగ ప్రచారం చేసుకుంటున్నా భారత పాలకులు ఆకలి సూచికల్లో 127 దేశాల్లో 105వ స్థానంలో ఉన్నదని అంటే మన పరిస్థితి ఏంటో అర్థం అవుతుందని గుమ్మడి నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు, సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ, టేకులగూడెం సర్పంచ్ గుమ్మడి సందీప్, ఏఐపీకే ఎంఎస్ నాయకులు చల్ల రాజు, రావుల నాగయ్య, మేక రామనాథం, పొట్లపల్లి కృష్ణ, కోడం సీతారాములు, గుమ్మడి ఎర్రయ్య, గుమ్మడి సరోజిని, అనసూర్య, సీత, సమ్మక్క, సత్తిరెడ్డి,సక్రు, రాము, రమణ తదితరులు పాల్గొన్నారు.